వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఆదివారం 18 మే 2025

## ఎస్సార్ఐటీ విద్యార్థికి గోల్డ్‌మెడల్

ప్రొద్దుటూరు క్రైం, మే 17, ప్రభాతవార్త:




సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగంలో 2024-24 బ్యాచ్ విద్యార్థి సయ్యద్ మహ్మద్ అక్రమ్ అనే విద్యార్థి అకాడమిక్‌లో 86.50 శాతంతో ఉత్తీర్ణత సాధించినందుకు జేఎన్టీయూ అనంతపురంలో శనివారం జరిగిన 14వ స్నాతకోత్సవంలో ఏపీ గవర్నర్ జస్టీస్ అబ్దుల్ నజీర్ గారి చేతఉల మీదుగా ప్రతిష్టాత్మకమైన బంగారు పతకం అందుకోవడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు విద్యార్థీనిని అభినందించారు.

## నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక..

కడప మే 17 ప్రబాతవార్త :



రెండ్రోజుల పర్యటన నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత జిల్లాకు రానున్నారు. ఈ మేరకు మంత్రి సవిత కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. పెనుకొండ నుంచి బయలుదేరి, ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు కడపకు మంత్రి చేరుకోనున్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న టీడీపీ మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించనున్నారు. అనంతరం మహానాడు నిర్వహణ సన్నాహక సమావేశంలో పాల్గొనబోతున్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కడప జిల్లాకు చెందిన అధికార కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనబోతున్నారు. రాత్రికి కడపలోనే ఇన్చార్జి మంత్రి సవిత బస చేయనున్నారు. రెండోరోజు సోమవారం ఆర్ట్స్ కాలేజీ సమీపంలో నిర్మించనున్న స్టార్టప్ హబ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం ఆమె విజయవాడ బయలుదేరనున్నారని ఆ ప్రకటనలో మంత్రి కార్యాలయం తెలిపింది.

# స్వచ్ఛ జిల్లాగా కడప..!.. : కలెక్టర్

స్వచ్ఛ దివస్ లో భాగంగా.. చెన్నూరులో "బీట్ ది హీట్ (వేడిమిని అధిగమించడం ఎలా ?) కార్యక్రమానికి శ్రీకారం..

చెన్నూరును స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే








కడప, మే 17 : ప్రబాతవార్త :

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా.. కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జేసీ అదితిసింగ్ తో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి "బీట్ ది హీట్ (వేడిమిని అధిగమించడం ఎలా ?) కార్యక్రమాన్ని చెన్నూరు గ్రామ పంచాయితీ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటైసభ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికార రాజ్యలక్ష్మి సభకు హాజరైన అధికారులు, ప్రజలతో స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రతిజ్ఞను అందరితో పాలికించి, ప్రమాణం చేయించారు. అనంతరం చెన్నూరు పంచాయతీ కార్యాలయం నుండి స్వచ్ఛత ర్యాలీని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. కాగా చెన్నూరు పట్టణ చౌరస్తా వరకు సాగిన స్వచ్ఛతా ర్యాలీలో అధికారులు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొని మానవ హారంతో ర్యాలీని ముగించారు. అనంతరం పలు వాణిజ్య సముదాయాల వద్ద చెత్తను సేకరించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. స్వచ్ఛ దివస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ శనివారాన్ని ఖిబీట్ ది హీట్" థీమ్ తో మనం వేసవి వేడిమి నుండి ఎలాంటి కార్యక్రమంను చేపట్టడం జరుగుతోందన్నారు. ఆ మేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేద్దామన్నారు. వేసవి వేడిమి నుండి ఉపశమనం ఎలా పొందాలి ? అనే అంశానికి సంబందించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో ఏదోఒక పనిమీద బయట ఎండలో తిరగాల్సి వస్తుందన్నారు. ఈ సీజనంలో ప్రధానంగా ప్రమాదకరం అన్నారు. మన పరిసరాలను కూడా అవి విషపూరితం చేస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇంటి పరిసరాల్లోకూడా రెండు మొక్కలను నాటి మన పరిసరరాల్లో ఉష్ణోగ్రతను తగ్గించే విధానాన్ని అమలు చేయాలన్నారు. ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఏడాది నాటికి చెన్నూరు పట్టణాన్ని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా, తీర్చి దిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ విషయంలో ఎవరో వచ్చి చేస్తారు అన్న ధోరణిలో కాకుండా మన పరిసరాలు, ఉన్న ఊరు శుభ్రత కోసం ప్రతి ఒక్క పౌరుడు పాటుపడాలన్నారు. ప్రస్తుత వేసవి సీజన్ లో అధిక ఎండ తీవ్రత కారణంగా ఎదురవుతున్న వేడిమితో ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు ఎదురవుతాయని ఈ వేడి నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతి కుటుంబ సభ్యులు శ్రద్ధ చూపాలన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రధానంగా ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు అధిక వేడిమి నుండి ఎదుర్కొనేందుకు తగిన ఆరోగ్య చర్యలను తీసుకోవాలన్నారు. అందుకు సంబందించి డ్వామా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రా దివస్‌గా నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అదికూడా మన జిల్లా నుండే నాలుగు నెలల క్రితం అమలు కావడం శుభపరిణామం అన్నారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా, మన జిల్లాను స్వచ్ఛమైన కాలుష్య రహిత జిల్లాగా అలాగే చెన్నూరును స్వచ్ఛమైన ఆరోగ్య పట్టణంగా చెన్నూరును తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. స్వచ్ఛతలో చెన్నూరు పట్టణాన్ని ఇతర పట్టణాలు కూడా ఆదర్శంగా తీసుకునే స్థాయికి పాంచాయతీ ప్రజలే తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిపిఓ రాజ్యలక్ష్మి, జెడ్పి సీఈవో ఓబులమ్మ స్థానిక ఎంపిపి సురేష్ యాదవ్, సర్పంచ్ వెంకట సుబ్బయ్య, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఎస్సి కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, మే 17 ప్రబాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అధికారులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలకు అధికారులపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి వారికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ముందుకు వెళుతుందని అధికారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

కన్నుల పండువగా

## వెంకటేశ్వర స్వామి రథోత్సవం

- గోవింద నామస్మరణతో మార్మోగిన జమ్మలమడుగు
- వేలాది మంది భక్తులతో కిక్కిరిసిన జమ్మలమడుగు రథోత్సవం



జమ్మలమడుగు, మే 17, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి తిరునాళ్ల సందర్భంగా శనివారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద రాష్ట్ర విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, బీజేపీ నాయకులు శివ నారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, వేలాది మంది ప్రత్యేక పూజలు చేసి టెంకాయ కొట్టి రథోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తుల నడుమ వెంకటేశ్వర స్వామి రథోత్సవం బయలుదేరింది. ఈ రథోత్సవంలో వేలాది మంది యువకులు, భక్తులు, మహిళలు చిన్నారులు, గోవింద నామ స్మరణతో స్వామి వారి రథాన్ని లాగుతూ కన్నుల పండువగా స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, అర్బన్ సీఐ లింగప్పలు ఇంకా పలువురు సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా భద్రతా వలయంగా ఏర్పడి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా రథోత్సవం నిర్వహించేలా పర్యవేక్షించారు. రథోత్సవం వెంట భక్తులకు చల్లటి తాగునీరు, మజ్జిగ, పానీయాలు అందజేశారు. మత సామరస్యం వెల్లి విరిసిన వేల జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పట్టణంలోని ఆయా మసీదుల, ముస్లిం మదరసాల పీఠాధిపతులు, వందలాది మంది ముస్లిం సోదరులు కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. స్థానిక పాత బస్టాండులో ప్రత్యేక షెల్టరు ఏర్పాటు చేశారు.

హిందూ ముస్లిం భాయీ భాయీ - మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేస్తూ రథోత్సవంలో భక్తులు పాల్గొన్నారు. ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న వ్యతిరేక చర్యలకు ధీటుగా జమ్మలమడుగు పట్టణంలో హిందువులు, ముస్లింలు వేరు వేరు కాదని కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలసి అన్నదమ్ముల్లా జీవిస్తున్నారని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి, కొండాపురం మండల బీజేపీ నాయకులు శివ నారాయణరెడ్డి, పలువురు అధికారులకు, నాయకులకు ముస్లిం మైనార్టీ నాయకులు శాలువాలతో సన్మానం చేసి స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముల్లా జానీ, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మగ్బుల్ బాషా, షేక్ ఉస్మాన్ బాషా, పఠాన్, సర్దార్ ఖాన్, వందల సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు వేలాది సంఖ్యలో హిందువులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి





లక్కిరెడ్డిపల్లి, మే 17; ప్రభాతవార్త

కలియుగ దైవము ఆ వెంకటేశ్వర స్వామి ని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని పందిళ్ళపల్లి గ్రామ పంచాయతీలోని జే వడ్డేపల్లి లో ( దేవరెడ్డు) ఆలయము నందు శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరై ఆలయంలో పూజలు నిర్వహించి కల్యాణోత్సవాన్ని తిలకించారు ఈ సందర్భంగా స్వాముల వారికి పట్టు వస్త్రాలు సమ ర్పించి పూజలో పాల్గొన్నారు గ్రామస్తులు మంత్రికి గజ మాలతో సన్మానం చేసి స్వాగతం పలికారు అనం తరం గ్రామంలో పర్యటించి త్రాగునీరు రోడ్లు ఇతర సమస్యలపై ప్రజలతో ఆరా తీశారు ఈ సందర్భంగా జే వడ్డేపల్లిలో గత ఐదు సంవత్సరాలుగా తాగు నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వీరి సమస్య తీర్చామని ఆయన అన్నారు. కుర్నూతల ఎగువ వడ్డేపల్లి నుంచి జే వడ్డేపల్లి వరకు రోడ్డు ఏర్పాటు చేస్తా మని ఆయన తెలియజేశారు అనంతరం గ్రామంలోని సమస్యలపై ఆరా తీశారు.

### ధ్వజస్తంభాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

పందిలపల్లి లోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ఎదుట ధ్వజస్తంభాన్ని కాయ కర్పూరం సమర్పించి ప్రారంభించారు ఈ సందర్భంగా అందరితో పాటు కలిసి ధ్వజస్తంభం కార్యక్రమంలో పాల్గొన్నారు కళ్యాణోత్సవంలో చంద్రశేఖర్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి యువజన నాయకుడు యనమల మదనమోహన్ మ్యూ వెంకటరమణ, దేవనాద్ రెడ్డి సుధీర్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు పాపయ్య, రామచంద్ర,, వెంకటరమణ, ఆలయ కమిటీ సభ్యులు బాబు, రమణ, జనార్దన్ రెడ్డి, రామాంజనేయులు, రామాపురం యువ నాయకులు గాలివీడు సురేంద్రారెడ్డి, దేవనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ఈశ్వరయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

కస్తూరి రాజు గారి పల్లి పంచాయతీలోని చాగలగొట్టపల్లి కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఈశ్వరయ్య ఈ మధ్యకాలంలో గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు తో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాలు అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యాన్ని ఇచ్చారు అలాగే కస్తూరీరాజు గారి పల్లి కు డీలర్ పూజారి వెంకటరమణను పరామర్శించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు

## స్వచ్ఛ రాజంపేట అందరి బాధ్యత కావాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు

రాజంపేట అర్బన్, మే17 ప్రభాతవా ర్త

రాజంపేట మున్సిపల్ పరిధిలో అన్ని ప్రాంతాలు శుభ్రంగా ఉండాలంటే అది అందరి బాధ్యత కావాలని అప్పుడే స్వచ్ఛ రాజంపేట సాధ్యమని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు అన్నారు. శనివారం రాజంపేటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్ వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు స్వచ్ఛత, పచ్చదనం పెంపొందించడంపై నినాదాలు చేస్తూ, గ్రీన్ ఎనర్జీపై ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చైతన్యం కలిగించారు. ర్యాలీ అనంతరం కొత్త బస్టాండ్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ను స్వయంగా మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసులు చేయించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల కోసం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా మూగజీవుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, తాగునీటి కుంటలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ ర్యాలీలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు

# మహానాడును జయప్రదం చేద్దాం : ఎమ్మెల్యే

కమలాపురం మే17 ప్రభాత వార్త



మనపై పెద్ద భారం ఉందని మహానాడు కార్యక్రమాన్ని మన నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయ ఆవరణంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అజ్వర్వర్ మనోహర్ నాయుడు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నర్సింహారెడ్డి పాల్గొన్నారు ముందుగా స్థానిక మూడు రోడ్ల కూడలి నుండి టిడిపి కార్యాలయం వరకు జాతీయ జెండాలు చేత పట్టుకుని ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు జవాన్లకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం టిడిపి కార్యాలయంలో జరిగిన సభలో వారు మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని మన జిల్లాలో మన నియోజకవర్గంలో నిర్వహించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ మనపై నమ్మకంతో పెద్ద భారం పెట్టారని ఆ నమ్మకాన్ని కొమ్ము చేయకుండా మనందరం కలిసి విజయవంతం చేస్తామని వార్ను తెలిపారు. పార్లమెంటు కమిటీ రాష్ట్ర కమిటీ పంపించి ఆ సమస్యలను తీర్చేదానికోసం ఈ మినీ మహానాడు జరపడుతుంది వారు తెలిపారు. 27 28 29 తేదీలలో మన కమలాపురం నియోజకవర్గంలో మహానాడు జరబోతుంది రాష్ట్ర పండుగ మనందరి పండుగ ఆ పండుగను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున మన కమలాపురం నియోజకవర్గం నుండి కూడా రావాల్సిందిగా ఈ సందర్భంగా అందరినీ ఆహ్వానిస్తున్నాం అని వారు తెలిపారు అయితే ఒక్క నిమిషం ఈ సందర్భంగా మీ అందరికి తెలియజేసేది ఇంత వర్షం పడుతున్న మీరందరూ కూడా కదలకుండా కూర్చుని కార్యక్రమాన్ని ఇది మాది అని తలచి విజయవంతం చేస్తున్నారు మీ అందరికీ కూడా కృతజ్ఞతలు చేసుకుంటున్నాను తెలిపారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా పాలక పక్షంలో ఉన్నప్పుడు కూడా రాష్ట్ర కమిటీ ఏ కార్యక్రమం మొదలుపెట్టిన దాని కమలాపురంలో నిర్వహించి విజయవంతం చేశామని జిల్లాలో ఎక్కడ ఏ ప్రోగ్రాం పెట్టిన ఎక్కడ ఫెయిల్ అవుతుంది అన్న అనుమానాలు రాష్ట్ర కమిటీకి ఉన్న కమలాపురంలో నిర్వహిస్తే విజయవంతం అవుతున్న నమ్మకం వారిలో ఉన్నందుకే మనకు ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని అప్పజెప్పారన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై మళ్లీ మహానాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరిస్తారరానరు. కమలాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## హాజరైన సర్పంచ్ పసుపులేటి చలపతి




**మదనపల్లి మే 17 ప్రభాతవార్త**

మదనపల్లి రూరల్ మండలం కురవంక గ్రామపంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.పంచాయతీ పరిధిలో జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలో సర్పంచ్ పసుపులేటి చలపతి, డి ఎల్ డి ఓ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో తాజ్ మస్రూర్ పంచాయతీ కార్యదర్శి షబానా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజల ఆరోగ్యం,పర్యావరణ సమతుల్యం దెబ్బతింటోందన్నారు.ప్లాస్టిక్ ఎక్కువగా వాడడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన జబ్బులు సోకే అవకాశం ఉందన్నారు. అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలని వీరు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజ, వార్డు మెంబర్లు కృష్ణమూర్తి, సచివాలయం ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు,ప్రజలు పాల్గొన్నారు. ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సచివాలయంకు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు, కార్మికులకు మండు వేసవిలో దాహర్తిని తీర్చేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో తాజ్ మస్రూర్, సెక్రెటరీ షబానా, తదితరులు పాల్గొన్నారు.

# 20 నుండి వీరాంజనేయ స్వామి తిరుణాల

**సిద్ధవటం మే 17 ప్రభాతవార్త**



మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం ఈ నెల 20 నుండి 22 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సింగంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వ తేదీ వీరాంజనేయ స్వామికి తిరునాల మహోత్సవంలో భాగంగా గణపతి పూజ పుణ్యాహవాచనం, ధ్వజారోహణ, అంకురార్పణ నవ కలిస స్థాపన, పంచామృతాభిషేకం, ఆకు పూజ, అర్చన, మంగళ హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు వంటి పూజా కార్యక్రమాలు జరుగనున్నారు. కావున లింగంపల్లి, కడపాయపల్లె, మంగనవాండ్ల పల్లె ప్రజలు, భక్తులు ఉత్సవాల్లో పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామి కృపకు పాత్రులు కావలసిందిగా ఆయన కోరారు.

# అంటువ్యాదులు నివారించేందుకు స్వచ్ఛంద్రా స్వర్ణంద్ర



**సిద్ధవటం మే 17 ప్రభాతవార్త**

అంటువ్యాదులు నివారించేందుకు స్వచ్ఛంద్రా స్వర్ణంద్ర కార్యక్రమం చేపట్టినట్లు సిద్ధవటం సీహెచ్సీ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ తెలిపారు. సిద్ధవటం ఆసుపత్రిలో శనివారం ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణలో భాగం ప్రతి మూడవ శనివారం పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మే నెలలో రాష్ట్ర ప్రభుత్వం బీట్ ద హీట్ అనే కార్యక్రమం చేపట్టిందన్నారు. దీని వల్ల ఎండ వేడి, ఉష్ణోగ్రత వల్ల వచ్చిన దుష్ప్రభావాల వల్ల వచ్చే వ్యాధులు సోకాకుండ కాపాడుకోవాలని ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. ఎండ తీవ్రత ఉన్నచో గొడుగులు వాడాలన్నారు. ఓఆర్ఎస్ కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. అతిసారా వ్యాధికి గురి కాకుండా ఏటిఎం లాగా ఓఆర్ఎస్ లు ఏర్పాటు చేశామని ఎవరి ప్రమేయం లేకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకోవచ్చునన్నారు. ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది ఆసుపత్రి సమయం ముగిశాక అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో పక్షుల కోసం నీటి వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఆసుపత్రిలో ఎలాంటి నీటి ఇబ్బందులు లేవన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్మశాన వాటికల అభివృద్ధికి 5 కోట్ల నిధులు మంజూరు



**చాపాడు. మే 17. ప్రభాతవార్త..**

పైలెట్ ప్రాజెక్టు కింద నియోజకవర్గ వ్యాప్తంగా మండలానికి ఐదు చొప్పున 25 స్మశాన వాటికల అభివృద్ధికి ఐదు కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. శనివారం మండలంలోని అన్నవరం,భద్రిపల్లె గ్రామాలలోని స్మశాన వాటికల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి బ్రతికి ఉండగానే ఉండే గౌరవంతో పాటు చనిపోయిన తర్వాత కూడా గౌరవం కోసం స్మశాన వాటికల అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఎన్నికల హామీలలో భాగంగా ప్రత్యేక ఆమోదంతో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. స్థలాలు లేని గ్రామాలలో ప్రభుత్వ భూమిలో స్మశాన వాటికల నిర్మాణం చేపడతామని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గానికి 300 మినీ గోకులాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, పార్లమెంటరీ అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ గురివిరెడ్డి, మాజీ జడ్పిటిసి మేకల బాబు, మాజీ మండల అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, భద్రపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త గుత్తి వీర నారాయణ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సెల్ బైక్ బొలేరో వాహనము డి ఇరువురు మృతి

**బద్వేలు, మే 17 , ప్రభాతవార్త**

బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు ఐటిఐ కాలేజ్ దగ్గర శనివారం సాయంత్రం ఎక్సెల్ బైకు బొల్లోరా వాహనం ఢీకొని ఎక్సెల్ బైక్ లో ఉన్న ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే కలసపాడు మండలం సింగరాయపల్లి గ్రామానికి చెందిన తలారి జస్వంత్ (14) అతని అవ్వ ఎంబడి సౌరమ్మ (45 )ఇరువురు కలసపాడు నుంచి సింగరాయపల్లెకు వెళుతుండగా ఐటిఐ కళాశాల దగ్గర ఎక్సెల్ బైకు బొలెరో వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. సింగరాయపల్లిలో జరిగే తిరుణాలకు సరుకుల నిమిత్తం కలసపాడు నుంచి ఇంటికి సరుకులు తీసుకు వెళుతుండగా అటువైపు చెన్నుపల్లి నుంచి గొర్రెలు తీసుకొని సంతకు వెళుతుండగా ఐటిఐ కాలేజ్ దగ్గర ప్రమాదం జరిగిందని తెలిసింది పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేసి విచారిస్తున్నట్లు కలసపాడు ఎస్సై తిమోతి తెలిపారు.

# స్వచ్ఛంద్రస్వర్ణాంధ్ర చెప్పడం తప్ప ఆచరణ శూన్యం



**వేంపల్లె మే,17:(ప్రభాత వార్త)**

స్వచ్ఛంద్రస్వర్ణాంధ్ర చెప్పడం తప్ప ఆచరణ మాత్రం శూన్యమని, వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ఎక్కడా చూసినా పారిశుధ్యం అధ్వానంగా మారి ఉందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి లు ధ్వజమెత్తారు. శనివారం వేంపల్లెలోని వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు చెత్త, మురికి కాలువలు శుభ్రం చేస్తూ స్వచ్ఛంద పారిశుధ్య కార్యక్రమం ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేంపల్లె గ్రామ మేజర్ పంచాయతీలో దాదాపు 50 వేలకు పైగా జనాభా ఉందన్నారు. గత కొంత కాలంగా పారిశుధ్యం పడకేసి అధ్వానంగా తయారైందన్నారు. కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం వల్ల తమ విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు. దీంతో మురుగు నీటి కాలువలు చెత్త చెదారంతో పూడిపోయి ఉన్నట్లు తెలిపారు. రోడ్లపై చెత్త చెదారం పేరుకుపోయి చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. పందులు, కుక్కలు, ఆవులు, దోమలతో ప్రజలు సహజీవనం గడుపుతున్నారని, మలేరియా, డెంగ్యూ, అతిసార, టైఫాయిడ్ తదితర అంటు వ్యాధులు విజృంభించాయని విమర్శించారు. పంచాయతీకి ప్రధాన ఆదాయ వనరైన మార్కెట్ టెండర్ గడువు ముగిసిందన్నారు. మళ్లీ టెండర్ వేయలేదని, అపరిశుభ్ర వాతావరణంలో దుమ్ము, ధూళితో మార్కెట్ ప్రాంతం ఉందన్నారు. అలాగే రూ. 1.40 కోట్లతో నిర్మించిన రైతు బజార్, శాఖల మధ్య సమన్వయం లేక ప్రారంభానికి నోచుకోలేదన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారించి, ప్రజలను రోగాల బారి నుంచి కాపాడాలని, కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బందికి జీతాలు చెల్లించాలని, విధులను సక్రమంగా నిర్వర్తింప చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

# పిడుగుపడి ఒకరు మృతి

**చాపాడు. మే 17.ప్రభాతవార్త..**

మండలంలోనిపల్లవోలు గ్రామంలో శనివారం పిడుగు పడి ఒకరు మృతి చెందారు. వివరాలలోకి వెళితే పల్లవోలు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన బాలాయపల్లి సుబ్రహ్మణ్యం (42) సమీపంలోని పొలాల్లోకి గేదెలను మేపుటకు వెళ్లాడు. ఒక్కసారిగా సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతోపాటు, పిడుగుపాటుకు మృతుడుస్పృహ తప్పి పడిపోవడంతో స్థానికులు సమాచారాన్ని తెలుసుకొని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇరువురు సంతానం, సుబ్రమణ్యం మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# హెల్మెట్ దరిద్దాం ప్రాణాలు కాపాడుకుందాం

**బద్వేలు, మే 17, ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని అర్బన్ సిఐ రాజగోపాల్ తెలిపారు. శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణ మరియు పరిసర ప్రాంత ద్విచక్ర వాహనదారులు యాక్సిడెంట్ కు గురి అయినప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయన్నారు. కావున ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మీ ప్రాణాలను కాపాడుకొని మీపై ఆధారపడిన ఇంట్లో వారిని విస్మరించరాదన్నారు. ఎవరైనా హెల్మెట్ ధరించుకున్న ద్విచక్ర వాహనం నడిపిన వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుందన్నారు రెండవసారి సదరు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది, కావున ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్స్ ధరించవలసిందిగా తెలిపారు.

# వెల్లాల హుండీ ఆదాయం రూ5లక్షల 42వేలు



**రాజుపాళెం, మే 17,ప్రభాతవార్త.**

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీసంజీవరాయస్వామి, శ్రీచెన్నకేశవస్వామి, శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీలు లెక్కింపు శనివారం ఏ.సి మల్లికార్జునప్రసాద్ ఆద్వర్యంలో ఇ.ఓ వెంకటరమణ, ఉత్సవ కమిటి చేర్మేన్ జి.ఎల్.నారాయణరెడ్డి సమక్షంలో నిర్వహించగా దేవస్థానంనకు రూ 5లక్షల42వేల314లు ఆదాయం వచ్చినది. ఈకార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి,సుబ్బిరెడ్డి,తదితరలు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి చల్లంగా చూడమ్మ..



**పెండ్లిమర్రి, మే 17, ప్రభాతవార్త:**

భక్తులు అమ్మ గంగమ్మ తల్లి చల్లంగ చూడమంటూ కోరుకున్నారు. శనివారం గంగమ్మ తల్లి తిరునాళ్ల వైభవంగా జరిగింది. అమ్మవార్లకు భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయ సమీపంలో కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ సమీపంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సమీపంలో బండలాగుడు పోటీలు మండల టీడీపీ కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి బండలాగుడు పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర విజయవంతం

**కలికిరి, మే 17, ప్రభాతవార్త:**

మండలంలోని 14 పంచాయతీలలో మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్ పర్యవేక్షణలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా 14 పంచాయతీల్లో స్థానిక సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించడం, వైద్యశిబిరాలు, చలివేంద్రం, పశువుల తొట్ల పర్యవేక్షించడం జరిగింది. కలికిరిలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్, పంచాయతీ ఈవో అశోక్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. మర్రికుంటపల్లెలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డి రామ్, పంచాయతీ కార్యదర్శి నవాజ్ బాషా ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి అనంతరం చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. మేడికుర్తి వైద్యాధికారి చిన్నరెడ్డప్ప పర్యవేక్షణలో ఏఎన్ఎం రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రజలకు చికిత్సలు నిర్వహించి మందులు అందించారు. 14 గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ వో కార్యాలయ పాలనాధికారి సురేంద్ర బాబు, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్‌రెడ్డి, జూ అసిస్టెంట్ సయ్యద్, వెలుగు ఏపీఎం దేవసేన, పంచాయతీరాజ్ డీఈ మధుసూదన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, స్వచ్ఛభారత్ మండలకోఆర్డినేటర్ శంకర్, ఉపాధి ఏపీవో మంజుల, పంచాయతీకార్యదర్శులు, సర్పంచులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి జేఎన్‌టీయూ కళాశాల విద్యార్థి మృతి

**కలికిరి, మే 17, ప్రభాతవార్త:**

కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి సి.రాకేష్(18) శనివారం మధ్యాహ్నం కళాశాల సమీపంలోని బావి వద్దకు ఈతకు వెళ్లి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. విజయనగరం జిల్లా బెబ్బులి మండలం పింటిపేట గ్రామానికి చెందిన సూర్యనారాయణ కుమారుడు కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు. శనివారం తన తోటి 10 మంది విద్యార్థులతో కలిసి ఈతకు వెళ్లాడు. వారిలో నలుగురికి ఈత రాదు. మిగతా ఆరు మంది బావిలో ఈత కొడుతుండడం విద్యార్థి రాకేష్ బావిలో దూకడం ఆ బావిలోని మట్టిలో కూరుకుపోయి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కలికిరి పోలీసులు పీలేరు నుంచి ఫైరింజన్ తెప్పించి విద్యార్థి మృతదేహాన్ని వెలికితీశారు. కలికిరి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ మదనమోహన్‌రెడ్డి తెలిపారు.

# బీపీ పరీక్షలు చేయించుకోవాలి




**ప్రొద్దుటూరు అర్బన్, మే 17 ప్రభాతవార్త :**

ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా పట్టణములోని యూపీహెచ్సి టీబీ రోడ్డు నందు అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ శశిభూషణ్ రెడ్డి, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ రక్తపోటు క్రమం తప్పకుండా చెకప్ చేయించుకున్నట్లయితే బీపీని అరికట్టవచ్చునని ప్రతి కుటుంబంలో సమాజంలో పనిచేయు పరిస్థితులలో సమస్యలు వస్తూపోతూ ఉంటాయని వాటి గురించి ఆలోచిస్తూ బీపీని పెంచుకోవద్దని ఆరోగ్యం పాడవుతే కోలుకోవడం అంత ఈజీ కాదని ఆహారపు అలవాట్లు, ధ్యానం చేయడం యోగా చేయడము, వాకింగ్ చేయడం వలన కూడా బీపీని నియంత్రించవచ్చుని వీటితోపాటు బీపీ,డయాబెటిస్ క్యాన్సర్ పరీక్షలు కూడా చేయించుకోవడం వలన బిపిని అరికట్ట వచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేష్, పట్టణ బిజెపి ప్రెసిడెంట్ వంకదార నరేంద్ర రావు, కమ్యూనిటీ ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి హాస్పిటల్ సిబ్బంది,హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (వీ.సి.ఐ) సభ్యుల పర్యటన



**ప్రొద్దుటూరు అర్బన్, మే 17 ప్రభాతవార్త :**

పశువైద్యకళాశాల ప్రొద్దుటూరు నందు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (వీ.సి.ఐ) పరిశీలకులు డా.విజయకుమార్, డా.సాహత్పురే ఈ నెల 14 నుండి 16 వరకు మూడు రోజులు సాధరణ తనిఖీలు నిర్వహించారు. వారు కాలేజి లోని వివిధ విభాగాలను, పశుచికిత్సాలయము, పశుగణక్షేత్ర సముదాయములు, విద్యార్థుల వసతి గృహాలు మరియు క్రీడావిభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి తమ సంతృప్తి ని వ్యక్తపరిచారు. ఈ సందర్భముగా భోధన, భోధనేతర సిబ్బందితో మరియు విద్యార్థిని, విద్యార్థులతో సమావేశమయ్యి వారియొక్క అభిప్రాయలను స్వీకరించారు. ఈ పర్యటనలో శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్ డా.వి.చెంగల్వరాయలు,కళాశాల అసోసియేట్ డీన్ డా.సిహెచ్ శ్రీనివాస్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మే 31 రైతుబహిరంగ సభను జయప్రదం చేయండి

**మైదుకూరు, మే 17, ప్రభాతవార్త:**

రైతు సేవ సమితి ఆధ్వర్యంలో చలో సిద్దేశ్వరం మే 31 రైతు బహిరంగ సభను జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల చేశారు.కర్నూలు జిల్లా సంగమేశ్వర వద్ద రాజకీయాలకతీతంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవ సందర్భంగా జరిగే రాయలసీమ రైతు సమస్యల బహిరంగ సభను జిల్లాలోని ప్రతి గ్రామం నుండి రైతులు,రైతు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ కోరారు.మైదుకూరు పట్టణ కడప రోడ్డులోని అంబేద్కర్ సర్కిల్లో రైతు సేవాసమితి మైదుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైతులతో కలిసి రాయలసీమ సమస్యలతో కూడిన బహిరంగ సభ పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో సమస్యలపై శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ త్రాగు, సాగునీటికే కేటాయించాలి,కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూల్ లో ఏర్పాటు చేయాలి,యువత భవితకు విద్యాలయాలు, పరిశ్రమలురాయలసీమలో ఏర్పాటు చేయాలి,పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు హంద్రినీవా, తెలుగు గంగ, గాలేరి నగిరి, వెలుగొండ ప్రాజెక్టుల కు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి మూడు సంవత్సరాల్లోపే పూర్తి చేయాలి, రాయలసీమలోని రాష్ట్రస్థాయి ప్రభుత్వ కార్యాలయాలను రాయలసీమలో నే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాసమితి మండల కార్యదర్శి నరసింహ, సుబ్బయ్య, రామ్మూర్తి,జంపన గంగిరెడ్డి, నరసింహులు, సైమన్ తదితరులు పాల్గొన్నారు.




# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**బ్రహ్మంగారిమఠం మే 17 ప్రభాతవార్త**

బ్రహ్మంగారిమఠం మండలంలోని అన్ని పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా శనివారం సోమిరెడ్డి పల్లె సచివాలయం 1 దగ్గర నుండి అధికారులు, నాయకులు, ప్రజలు ర్యాలీగా మఠం ఐదు రోడ్ల సెంటర్ నందు ప్రదర్శన గా మానవహారం , ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు, వ్యవసాయ, ఉపాధి కూలీలు ఎండలకు వడదెబ్బ తగలకుండా ఈ వేసవిలో మజ్జిగ, మంచినీళ్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తీసుకోవాలని, ఎండలు ఎక్కువ ఉన్నందువలన తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్, ఎల్లటూరి సాంబశివరెడ్డి, పూజ శివ యాదవ్, మల్లెపల్లె సర్పంచ్ భర్త నారాయణ, నాగయ్య, సుధాకర్, దస్తగిరి నాయుడు, మండల ఏవో మల్లికార్జున , జూనియర్ అసిస్టెంట్ సుజేంద్ర, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు, సచివాలయం అధికారులు, వైద్య సిబ్బంది సూపర్వైజర్ పుష్పరాజ్, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

**మదనపల్లెక్రైమ్, మే 17 ప్రభాతవార్త.**



నాటు సారా విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు మదనపల్లె ఎక్సైజ్ సీఐ భీమలింగ తెలిపారు. నిమ్మనపల్లి మండలం, బురుజుమాదిగపల్లికి చెందిన కె.రెడ్డెప్ప కుమారుడు కె.రవి (46), దివిటివారిపల్లికి చెందిన బి.నారాయణ కొడుకు బి.చిన్న రెడ్డెప్ప (54) వద్ద 13 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ లు జబీవుల్లా, డార్కస్, హెడ్ కానిస్టేబుళ్లు మహమ్మదఅలి, శ్రీనివాసులు, వెంకటేష్, నాగరాజు, మధు, శివరాణి లు పాల్గొన్నారు

# స్మశానాల అభివృద్ధికి నిధులు మంజూరు-ఎమ్మెల్యే



**దువ్వూరు, మే 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 5గ్రామాల పరిధిలో ఉన్న స్మశానాల అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు అయినట్లు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బుక్కాయి పల్లె గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షలతో స్మశానాల అభివృద్ధికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశానాలు పిచ్చిమొక్కలతో నిండి ఉండేవని అలా ఉండకూడదనే ఉద్దేశంతో ఎన్నికల సమయంలో స్మశానాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ హామీ మేరకు దువ్వూరు మండలంలో కృష్ణంపల్లె, దువ్వూరు, జిల్లెల్ల, గుడిపాడు, బుక్కాయి పల్లె గ్రామాలలోని స్మశానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. స్మశానంలో అక్కడ కాలకృత్యాలు తీర్చేందుకు నటి సమస్యల లేకుండా చూసేందుకు బోరు, రూంలు తదితర వాటిని నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధారెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీఓ హరికృష్ణ, ఉపాధి హామీ ఈసీ ప్రియాకం తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ

**దువ్వూరు, మే 17, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం కింద పరిసరాల పరిశుభ్రతపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుండి 3 రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీఓ హరికృష్ణ యాదవ్ మాట్లాడుతూ నెలలో ప్రతి 3వ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఇంటి చుట్టూ, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బంది అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రాయుడు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# బిపి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి

**బద్వేలు అర్బన్, మే 17, ప్రభాతవార్త**




పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము గాంధీనగర్ నందు శనివారం వరల్డ్ హైపర్ టెన్షన్ డే నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా వైద్యాధికారి మాట్లాడుతూ బీపీ ఎక్కువగా ఉండటం వలన పెరాలసిస్ వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎప్పటికప్పుడు తమ బీపీని చెక్ చేయించుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శరత్ చంద్ర, డాక్టర్ వి. వినయ్ డాక్టర్ సౌమ్య, హెల్త్ సూపర్వైజర్ వి.శివరామిరెడ్డి,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

IN THE COURT OF THE MACT Ist ADDL. DISRICT JUDGE, ANANTHAPURAMU
M.V.O.P.No: 96/2021
Between:.
Shaik Anwar Basha and Others ...Petitioners
And
G.Ashok Kumar Reddy and another ...Respondants
Notice to Respondant No:1
R1: G.Ashok Kumar Reddy, S/o Obula Subba Reddy, Major, residents of 53/185-8-2, Nabi kota, Sivalayam street, Kadapa District, Andhra Pradesh. Owner cum Driver of the Crime vehicle.
Where as the petitioners has filed a claim petition against you and the same is posted to 26-05-2025 fo your appearance. you are hereby directed to appear before the hon'ble court either in person or through an advocate duly instructed on 26-05-2025 at 10:30 A.M. failing which the matter will be heard and decided exparte.
(By order of the court)
P.Guru Prasad,V.Manjula
Advocates, Anantapuramu.

# వింటే భారతం వినాలి తింటే గారెలు తినాలి




**రామాపురం, మే 17: ప్రభాతవార్త:**

వింటే భారతం వినాలి తింటే గారెలు తినాలని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రామాపురం మండల కేంద్రంలో మహాభారత యజ్ఞ ముగింపు కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తింటే గారెలు తినాలి వింటే భారమే వినాలని మహాభారతం ఎంత విన్నా ఇంకా వినాలనిపిస్తుందన్నారు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో జరిగే మహాభారతానికి జిల్లా, రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందన్నారు. మహాభారతం పూర్వం నుంచి మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ధర్మం వైపు ప్రతి మనిషి నడవాలని మహాభారతాన్ని ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. 11 రోజులు పాటు జరిగే మహాభారతంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా దిగ్విజయంగా పూర్తి చేసినందుకు మహాభారతం నిర్వాహకులకు మంత్రివర్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఏడాది మహాభారతం మరింత ఘనంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులను మహాభారతం నిర్వాహకులు పూల మాలలు, దృశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మహాభారతానికి రూ.1 లక్ష రూపాయలు, కళాకారులకు రూ.10 వేలు విరాళం అందజేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి, భవన వెంకటరామిరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, మహాభారతం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం నాణ్యత, అమ్మకాలపై చంద్రబాబు మరోసారి మోసం

**ప్రొద్దుటూరు మే 17 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మద్యం నాణ్యత, అమ్మకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం విధానంలో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మోసాన్ని ఆయన వివరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంస్కరణల దిశగా మద్యం పాలసీని రూపొందించి పరిమిత సమయంలోనే మద్యం అమ్మకాలను కొనసాగించిన వైనాన్ని గుర్తు చేశారు. మద్యం పాలసీలో మద్యం తయారు చేసే డిస్టిలరీల నుండి కమిషన్ రూపంలో 3200 కోట్ల రూపాయలు అవినీతి చేశారని కక్ష పూరిత ధోరణిలో ప్రభుత్వ అధికారులకు సిఐడి చేత కేసులు నమోదు చేయించి ఎవరినైతే జైలుకు పంపించాలని వారిని టార్గెట్ చేసి అరెస్టులు చేయడం కక్షపూరితమైన చర్యగా ఆయన అభివర్ణించారు. భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ అధికారులు కీలక నిర్ణయాలు ఎలా తీసుకుంటారని అన్నారు. జగన్ మద్యం పాలసీపై గగ్గోలు పెట్టిన చంద్రబాబు గత ఎన్నికల సమయంలో మోసంపూరితమైన వాగ్దానాలలో భాగంగా మద్యం రేట్లు తగ్గిస్తానని నాణ్యమైన మద్యం అందిస్తానని నమ్మబలికి అధికారం చేపట్టారని విమర్శించారు. తీరా చూస్తే కొన్ని బ్రాండ్లపై పది రూపాయలు తగ్గించి మరికొన్నిటిపై పెంచి గతంలో ఉన్న బ్రాండ్లనే విక్రయించి ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు సంక్షేమ పథకాలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వం 60 మందిపై కక్షపూరితంగా కేసులు నమోదు చేసిందని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వంలో మధ్య దళారీ లేకుండా నేరుగా ప్రభుత్వమే పద్యం విక్రయించినది అందువల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగగా చంద్రబాబు ప్రభుత్వం లో మద్యం విక్రయాలు ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా ఓటమి నాయకుల జేబులు నింపుకుంటున్నాయని విమర్శించారు. సుమారు జిల్లాస్థాయిలో నాయకులు 1000 కోట్లు, రాష్ట్రస్థాయిలో కమిషన్ రూపంలో మద్యం ఫ్యాక్టరీల నుండి 1000 కోట్లు చంద్రబాబు దండుకుంటున్నారని విమర్శించారు. మద్యం అమ్మకాలలో ఏ బ్రాండ్లలో తగ్గించారని ఎలాంటి నాణ్యత ప్రమాణాలు ఉన్నాయో స్పష్టం చేయాలని ఆయన నిలదీశారు. మద్యం ఎలాంటి నాణ్యత లేదని ధరలు పెంచి అమ్మకాలు జరుపుతున్నారని ఆయన విమర్శించారు. దీన్ని బట్టి చూస్తే గ్రామీణ ప్రాంతాలలో చెప్పుకునే అత్త కోడలికి నీతులు చెప్పి తెల్లవారక లేచిపోయిందన్న సామెత గుర్తుచేస్తోందని ఎద్దేవా చేశారు. జగన్ సంస్కరణలు చేపట్టి పాలన కొనసాగిస్తే చంద్రబాబు పాత చింతకాయ పచ్చడి లాగే పాలన కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ మంచి వల్లే తాము అధికారంలోకి రాలేకపోయామని, చంద్రబాబు లాగా అబద్ధాలు మోసం చేసి ఉంటే అధికారంలో ఉండేవారమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు చంద్రబాబు మోసపూరితమైన పాలన తీరును గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## స్టాంపు వెండర్లు అమ్మకందారులు కూడా ప్రజా సేవకులే..

**(అమ్మకంలో లంచం తీసుకుంటే అవినీతి నిరోధక చట్టం క్రింద కేసు నమోదు చేయవచ్చు)**

**- సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు**

**బద్వేలు లీగల్, మే 17 ప్రభాతవార్త :**

అవినీతి నిరోధక చట్టం-1988 ప్రకారం స్టాంపు పత్రాలు విక్రేతలు కూడా ప్రజా సేవకులే అని సదరు స్టాంపుల అమ్మకంలో స్టాంపులపై ముద్రించిన పైకము కంటే అధికంగా తీసుకున్నట్లయితే అవినీతి నిరోధక చట్టం క్రింద లంచం తీసుకున్నట్లుగానే కేసు నమోదు చేయవచ్చని సుప్రీం కోర్టు ధర్మాసనం తే.02-5-2025 దీన ఈ తీర్పును వెలువరించింది. స్టాంపులు అమ్మేవారు కూడా సేవలందించేవారే కాబట్టి లంచం తీసుకుంటే నేరంగా పరిగణించవచ్చని ధర్మాసనం అభిప్రాయపడుతూ తమ తీర్పు ద్వారా స్టాంపుల విక్రయాలలో జరిగే అవకతవకలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందని కూడా ధర్మాసనం పేర్కొంటూ ఈ తీర్పును వెల్లడించండి. 2003 సంవత్సరంలో ఢిల్లీలో ఓ స్టాంపు వెండరు రూ.10/-లు విలువ గల స్టాంపు పైన అదనంగా 2 రూపాయలు వెరసి 12 రూపాయలు వసూలు చేశారు. దీనిపై పిర్యాదు అందుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు అతనిపై సెక్షన్-7,13(1)(డి), మరియు తదితర సెక్షన్‌ల క్రింద మరియు 13(2) ఆఫ్ పిసి యాక్ట్ కేసు నమోదు చేయగా ట్రయల్ కోర్టు అతడిని దోషిగా ప్రకటిస్తూ 1 సంవత్సరం జైలు శిక్ష కూడా విధించింది. ఢిల్లీ హైకోర్టు కూడా ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది. ఈ క్రమంలో ఈ వ్యాజ్యం సుప్రీం కోర్టుకు అప్పీలు చేయబడగా విచారించిన ధర్మాసనం స్టాంపు పత్రాలు విక్రేతలు కూడా ప్రభుత్వానికి సంబంధించిన ఒక ముఖ్యమైన బాధ్యతను నిర్వహిస్తున్నందున ప్రజా సేవకులుగా పరిగణించాలని పేర్కొంటూ ప్రభుత్వం వారికి స్టాంపు పత్రాల విక్రయానికి రాయితీ ధర అందించడం ద్వారా పారితోషికం కూడా అందిస్తూనే ఉందని తెలిపింది. అందుకే వారు అవినీతి నిరోధక చట్టం పరిధి లోనికి వస్తారని, అధిక మొత్తాలను వసూలు చేసినట్లయితే శిక్షార్హులేనని స్పష్టం చేస్తూ ఈ తీర్పును వెలువరించింది. (అమాన్ భాటియా ఎదిరి స్టేట్ జిఎన్‌సిటి ఆఫ్ ఢిల్లీ క్రిమినల్ అప్పీల్ నెం.2613/2014.)

## భవిష్యత్ తరాలకు నీటిని పొదుపు చేసుకోవాలి

**జాతీయ సేవ పథకం అధికారి జయమ్మ**

**పులివెందుల,మే17, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ జీవ మనుగడ కోసం భవిష్యత్ తరాలకు నీటిని వృథా చేయకుండా పొదుపు చేసుకోవాలని జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జయం అన్నారు. పులివెందులలోని స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా "నీరుమీరు" అనే అంశం మీద కార్యక్రమం 17 మే శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. వాటర్ టేబుల్స్ స్థాయి పెరిగితే బోర్ వెల్స్ తవ్వే అవసరం లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. వర్షపు నీటిని సంరక్షించుకోవడం, ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం మొదలగు పద్ధతులు ద్వారా నీటి వనరులను కాపాడుకుంటే భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గించి తద్వారా వాటర్ టేబుల్ ను మెరుగుపరుచుకోవచ్చన్నారు. ఆహార పరిశ్రమలు మరియు ఇతర పరిశ్రమల నుంచి వచ్చే వృధా నీటిని రీసైక్లింగ్ చేయడం ద్వారా ఆ నీటిని నీటిపారుదలకు మరియు ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పించే దిశగా ప్రభుత్వం నేడు "నీరుమీరు" అనే అంశం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రవేశపెట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు కళాశాల భవనం ఎదురుగా ఉన్న చెక్ డ్యాం ప్రాంతంలో ఉన్న ముళ్ళ కంచెలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, పి.డి. డాక్టర్ రాజశేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.




పరిసరాలను శుభ్రం చేస్తున్న కళాశాల విద్యార్థులు

## పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

**గాలివీడు, మే 17(ప్రభాతవార్త):**




పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్చాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మూడవ శనివారం సందర్భంగా ఎంపీడీఓ జవహర్‌బాబుతో కలిసి అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్చాంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా గాలివీడు-2 గ్రామ సచివాలయం నుండి బస్టాండు వరకు బీట్ ద హీట్ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అంతేగాక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు, గోరాన్‌చెరువు, అరవీడు, గాలివీడు గ్రామాల్లో వైద్యశిబిరాలు, పశువులకు నీటితొట్లు ఏర్పాటు, పక్షులకు నీటి సౌకర్యం కల్పించడం, అన్ని గ్రామ పంచాయతీలలో చెత్తడిబ్బలను తొలగించినట్లుగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్, పీఆర్ జేఈలు, ఏఓ జాబీర్‌అహమ్మద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి.హెచ్.డి పట్టా పొందిన మంచూరి కృష్ణమూర్తి

**పీలేరు మే 17 ప్రభాతవార్త :**

నియోజకవర్గం పరిధిలోని కెవి పల్లి మండలం, గ్యారంపల్లి కురవపల్లికి చెందిన మంచూరి ఎర్రయ్య కుమారుడు, మంచూరి కృష్ణమూర్తి పి.హెచ్.డి పట్టా అందుకున్నారు. రసాయన శాస్త్ర విభాగంలో సమర్పించిన పరిశోధనా వ్యాసాల ఆధారంగా ఆయన పిహెచ్‌డి డాక్టరేట్ ఆలభించింది. శనివారం జరిగిన అనంతపురం జె.ఎన్.టి.యు.ఏ 14వ స్నాతకోత్సవ వేడుకలో మంచూరి కృష్ణమూర్తికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, విశ్వవిద్యాలయం ఉపకులపతి హెచ్. సుదర్శన్ రావు ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని ఆయనకు ప్రదానం చేశారు. డాక్టర్ కృష్ణమూర్తి వాస్తవానికి 2022లో తన పిహెచ్‌డిని పూర్తి చేశారు. అయితే ఆయన ఆ సమయంలో జార్జియా విశ్వవిద్యాలయంలో పోస్ట్‌డాక్టోరల్ పరిశోధన (పిడిఎఫ్) కొనసాగిస్తూ యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నందున 2024 జనవరి 6న జరిగిన 13వ స్నాతకోత్సవ వేడుకలో డాక్టరేట్ పొందలేకపోయారు. ఇటీవల ఆయన అదే విశ్వవిద్యాలయంలో తన పోస్ట్‌డాక్టోరల్ ఫెలోషిప్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. "ఎల్.సి ఎం.ఎస్/ఎంఎస్ సాంకేతికతను ఉపయోగించి మూడు ఫార్మాస్యూటికల్ డ్రగ్స్‌లో జెనోటాక్సిక్ ఇంప్యూరిటీల పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ, గుర్తింపు, పరిమాణీకరణ" అనే శీర్షికతో ఆయన చేసిన పరిశోధనకు డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఈ అధ్యయనం ఔషధాలలో జెనోటాక్సిక్ మలినాలను గుర్తించడం, ఇన్‌సిలికో పద్ధతుల ద్వారా వాటి సురక్షిత స్థాయిలను నిర్ణయించడం, అధునాతన ఎల్.సి ఎం.ఎస్/ఎంఎస్ విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి వాటిని లెక్కించడంపై దృష్టి పెడుతుంది. అనంతపురంలోని జె.ఎన్.టి.యు.ఏ ఓటిపిఆర్ఐ లో విశిష్ట కెమిస్ట్రీ ప్రొఫెసర్, డైరెక్టర్ అయిన ప్రొఫెసర్ జివి సుబ్బారెడ్డి మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన జరిగింది. ఇప్పటి వరకు ఈ అధ్యయనానికి సంబంధించిన 10 పరిశోధన పత్రాలు అమెరికన్ కెమికల్ సొసైటీ (ఏసీఎస్), స్ప్రింగర్, టేలర్, ఫ్రాన్సిస్, విలే, మెడికల్ గ్యాస్ రీసెర్చ్ (ఎంజీఆర్)తో సహా ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ పత్రికలలో ప్రచురించబడ్డాయి. డాక్టర్ కృష్ణమూర్తి తన పరిశోధనా థీసిస్‌ను తన మొత్తం కుటుంబానికి అంకితం చేశారు. ముఖ్యంగా తన తండ్రి యర్రయ్య మంచూరి గౌరవార్థం. ఈ అద్భుతమైన విజయాన్ని పురస్కరించుకుని, ఆయన తల్లి సిద్ధమ్మ, భార్య రాజేశ్వరి, కుమారుడు కేతన్ గణేష్, కుమార్తె కోషిత అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ఉపకులపతి సుదర్శన్ రావు నుంచి పీహెచ్డీ పట్టా స్వీకరిస్తున్న కృష్ణమూర్తి

## జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎండ నుంచి ఉపశమనం పొందవచ్చు

**బద్వేలు, మే 17, ప్రభాతవార్త**

ప్రజలు పలు రకాల జాగ్రత్తలు పాటించడం ద్వారా అధిక వేడి నుంచి బయటపడవచ్చని బిజి వేముల వీరారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కె.వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో యన్ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా బీట్ ది హీట్ అంశంపై అవగాహన కల్పిస్తూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కావున కొన్ని జాగ్రతలు పాటించాలని చెప్పారు. అవి 1.తగినంత నీరు తీసుకోవడం వలన శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉంటుందని, 2.రూఫ్ గార్డెన్స్, 3.చల్లదనానికి వైట్ పెయింట్ వేసుకోవాలని, 4.ఎండలు ఎక్కువగా వున్నప్పుడు బయట తిరగటం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్ర నోడల్ అధికారి సి.హెచ్.ఈశ్వరయ్య, యన్ యస్ యస్ సమన్వయ కర్తలు డా.యం. దొరస్వామి నాయక్,డా.జి.రవీంద్ర రెడ్డి , ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## విజయవంతమైన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం

**బద్వేల్, మే 17, ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు శనివారం బద్వేలులోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ బస్టాండ్ వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుందనీ అందులో భాగంగా " వేడి ప్రభావాలను తగ్గించడానికి, ప్రజలలో అవగాహన పెంచడానికి మరియు పట్టణ మరియు గ్రామీణ స్థితిస్థాపకత పై ప్రజలకు అవగాహన కల్పించారు అలాగే ఆర్టీసీ ఆవరణమంతా పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్ర మోహన్, మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి, ఆర్టీసీ డిఎం నిరంజన్, అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ మరియు ఫారెస్ట్ ఆఫీసర్ తో పాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రామాంజనేయరెడ్డి సహకారంతో మజ్జిగ వితరణ



**బద్వేల్ అర్బన్, మే 17, ప్రభాతవార్త**

కడప పట్టణానికి చెందిన సీనియర్ క్రిమినల్ అడ్వకేట్ యం. రామాంజనేయరెడ్డి , సతీమణి రెడ్డమ్మ కుటుంబ సభ్యులసహకారంతో శనివారం మధ్యాహ్నం మైదుకూరు రోడ్డు మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 400 మందికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కొలిశెట్టి రమణయ్య, మున్సిపల్ కమిషనర్ వాకమళ్ళ వెంకట నరసింహారెడ్డి, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ కుమార్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఆవోపా సెక్రటరీ సి,వి నాగేశ్వరరావు మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, తో పాటు పలువురు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బద్వేల్ పట్టణంలో చలివేంద్రం వద్ద ప్రతిరోజు నిర్వహిస్తున్న మజ్జిగ వితరణ కార్యక్రమానికి శనివారం రోజు సీనియర్ అడ్వకేట్ రామాంజనేయరెడ్డి పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు. అనంతరం పలువురు చేతుల మీదుగా క్రిమినల్ అడ్వకేట్ రామాంజనేయరెడ్డికి సత్కరించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది., ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ శ్రీకాంత్ రెడ్డి,అడ్వకేట్ విజయ్, అడ్వకేట్ కెనడి, మరియు అడ్వకేట్ రామాంజనేయులు రెడ్డి క్లర్క్ పెంచలయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు



## స్కానింగ్ ప్రోగ్రాంను పరిశీలన

**బద్వేల్ అర్బన్ ,మే 17, ప్రభాత వార్త**

బద్వేలులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందించే వైద్యసేవలు ,రికార్డులు నిర్వహణ అంశాలపై డాక్టర్ శరత్ చంద్ర మరియు పీహెచ్ సి సిబ్బందిని శనివారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి వివరాలు తెలుసుకున్నారు. ల్యాబ్ , ఫార్మసీ మరియు పీ.హెచ్.సి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నిపరీక్షలు (లిక్విడ్ ప్రొఫైల్, కిడ్నీ ఫంక్షన్ టెస్టు, లివర్ ఫంక్షన్ టెస్టు, షుగర్ మొదలయిన అన్నిరకాల టెస్టులు )అధునాతనమైన పరికరాల ద్వారా ఉచితముగా చేసి మందులు కూడా ఉచితముగా ఇవ్వడం అదే విధంగా ప్రధాన మంత్రి సురక్ష యోజన కార్యక్రమం కింద ప్రముఖ ప్రఖ్యాత ప్రసూతి మరియు గర్భ సంబంధిత వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత చే ఉచిత స్కానింగ్ కార్యక్రమం ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి డాక్టర్ లను సిబ్బందినీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు మెడికల్ ఆఫీసర్ శరత్ చంద్ర , హెల్త్ సూపర్ వైజర్ శివరామిరెడ్డి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మదనపల్లి మే 17 ప్రభాత వార్త**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని కోళ్ల బైలు గ్రామ పంచాయతీ దిగువ పల్లిలో ఎమ్మెల్యే సీఎం సహాయనిది చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేశారన్నారు. అనారోగ్యాలకు గురైన పేదలకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పుణ్యటిపాళ్యం పంచాయితీ చిప్పిలిలో తాగునీటి బోరును ప్రారంభించారు. గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వారపు సంతలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వారపు సంతకు వచ్చే రైతులకు వినియోగదారులకు తాగునీరు అందించేందుకే చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వారపు సంతకొచ్చే రైతులకు వినియోగదారులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. సంతలో ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధి పనులకి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**ఖాజీపేట, మే 17, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండలంలోని ఏటూరు గ్రామంలోని స్మశాన వాటిక అభివృద్ధి పనుల నిర్మాణానికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం నాడు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వ్యక్తి బతికున్నప్పుడు ఎలా బ్రతికినా చని పోయినప్పుడు అంతిమ సంస్కారాలు సవ్యంగా జరగాలన్నటువంటి ఆకాంక్షతో గత ఎన్నికల్లో స్మశాన వాటికల అభివృద్ధికి హామీ ఇచ్చాననీ, ఆ హామీని నేడు కార్యరూపం దాల్చి పైలెట్ ప్రాజెక్టుగా మైదుకూరు నియోజికవర్గంలో దాదాపు 25గ్రామాల్లో స్మశాన వాటికల అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఒక్కో స్మశాన వాటికకు 20లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, స్మశాన వాటికల్లో అక్రమణలు తొలగించడం, చుట్టూ కంచె ఏర్పాటుచేయడం, స్నానపు గదులు, నీటి వసతి, ఫ్లాట్ ఫారం తదితర పనులు చేయనున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని అవినీతి రహిత అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో జరుగుతుందని తెలిపారు. ఖాజీపేట మాజీ ఉప మ ండల అధ్యక్షుడు బొగ్గుల చంద్ర ఓబుళ్‌రెడ్డి మాట్లాడుతూ గౌరవ పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికల నాడు స్మశాన వాటికల అభివృద్ధికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అందుకు సంబంధించిన పనులను నేడు ప్రారంభించడం అందులో పైలెట్ ప్రాజెక్టు కింద మా ఏటూరు గ్రామాన్ని ఎన్నుకోవడం మాకు సంతోషదాయకమని అందుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున తేదేపా శ్రేణులు, నాయకులు, ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.



వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె, వీరబల్లి
మొలకలచెరువు, బి కొత్తకోట,
పెద్దతిప్పసముద్రం
రాయచోటి రూరల్, రాయచోటి అర్బన్

కడప జిల్లా

కడప క్రైం, కడప కలెక్టరేట్, సికెదిన్నె
వల్లూరు, కల్సపాడు, మైదుకూరు రూరల్
అట్లూరు, వేముల, మైలవరం, కొండాపురం
జమ్మలమడుగు రూరల్, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 15.05.2025 నుండి 20.05.2025 వరకు
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు
కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086